
నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి ...
ఎన్టీఆర్ కృష్ణా
మంగళవారం 27 జనవరి 2026 పేజీలు 8



మహనీయుల స్ఫూర్తితో...

# అభివృద్ధికి ముందడుగు వేద్దాం..




- జిల్లా ప్రగతి పథంలో పయనించేలా సమష్టిగా కృషి చేద్దాం
- అన్ని రంగాల్లోనూ 18.5 శాతం వార్షిక వృద్ధి లక్ష్యాన్ని చేరుకుందాం
- అన్నింటా స్పీడ్ ఆఫ్ డూయింగ్‌తో ముందుకెళ్తున్నాం
- ప్రజలకు నాణ్యమైన విద్య, ఆరోగ్య భద్రతకు పెద్దపీట
- రైజ్ కేంద్రం ద్వారా మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతాం
- 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

వివరాలు 2లో

# కృష్ణాజిల్లాలో....

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**గౌరవ వందనం స్వీకరించిన కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజి, జిల్లా ఎస్పీ వి.విద్యా సాగర్ నాయుడు**



**కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్ :** సోమవారం కృష్ణాజిల్లా మచిలీపట్నం ఏ.ఆర్ పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి.

ముందుగా జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు విచ్చేసి పరేడ్ కమాండర్ అడ్మిన్ ఆర్ ఐ రాఘవయ్య నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా మిగతా 2లో

# మహనీయుల స్ఫూర్తితో అభివృద్ధికి ముందడుగు వేద్దాం







**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, జనవరి 26, మేజర్ న్యూస్ :** దేశ సమగ్రత పరిరక్షణ, పురోగతికి జాతి, కుల, మత, ప్రాంత భావనలు లేకుండా కృషిచేసేందుకు ఈ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మనందరం పునరంకితమవుదామని.. మహనీయుల త్యాగాల స్ఫూర్తితో అభివృద్ధికి ముందడుగు వేద్దామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. సోమవారం విజయవాడ ఇందిరాగాంధీ మునిసిపల్ మైదానంలో ఎన్‌టీఆర్ జిల్లా స్థాయి 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరిగాయి. వేడుకల్లో కలెక్టర్ లక్ష్మీశ ముఖ్య అతిథిగా హాజరై త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. గౌరవ వందనం స్వీకరించి పోలీస్ దళాలు, వివిధ కంటింజెంట్లు నిర్వహించిన కవాతును తిలకించారు. వేడుకల్లో భాగంగా కలెక్టర్ లక్ష్మీశ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం జిల్లా ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. వేడుకల్లో జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, డీసీపీ కృష్ణకాంత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ప్రసంగిస్తూ..**

జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య, అయ్యదేవర కాళేశ్వరరావు వంటి ఎందరో మహనీయుల వీరోచిత పోరాటాలు, అపురూప త్యాగాల ఫలితంగా స్వతంత్ర భారతావని సిద్ధించిందని, ప్రజలందరికీ సమాన హక్కులు, అవకాశాలు కల్పిస్తూ భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందించిన పవిత్ర రాజ్యాంగం పునాదిగా సమున్నత ప్రజాస్వామ్య సౌధాన్ని నిర్మించుకున్నామన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకుంటూ, దేశ పౌరులుగా మన విధులు, బాధ్యతలను అంకిత భావంతో నిర్వర్తించడం మనందరి కర్తవ్యమని పేర్కొన్నారు. దేశ సమగ్రత పరిరక్షణ, పురోగతికి జాతి, కుల, మత, ప్రాంత భావనలు లేకుండా కృషిచేసేందుకు ఈ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మనందరం పునరంకితమవుదామని పిలుపునిచ్చారు. అందరి సహకారం, భాగస్వామ్యంతో జిల్లా సర్వతోముఖాభివృద్ధి, సర్వజన సంక్షేమానికి కృషిచేద్దామని పేర్కొన్నారు.

**స్వర్ణాంధ్ర @ 2047 లక్ష్యంగా..**

ప్రజలందరి సంక్షేమం, సత్వర అభివృద్ధి లక్ష్యాలుగా రాష్ట్ర ప్రభుత్వం వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను, సూపర్ సిక్స్ ప్రాధాన్యతలను అమలు చేస్తోందని.. స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యాల సాధనకు సమిష్టి భాగస్వామ్యంతో ఈ పథకాలు, ప్రణాళికలను మన ఎన్ టీ ఆర్ జిల్లాలో విజయవంతంగా అమలు చేసుకుంటున్నామన్నారు. సమాజంలో పేదరికాన్ని సమూలంగా నిర్మూలించాలనే గొప్ప లక్ష్యంతో ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పీ 4 కార్యక్రమానికి జిల్లాలోని నందిగామ మండలం, ముప్పాళ్ల గ్రామంలో శ్రీకారంచుట్టడం మనందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. పేద కుటుంబాలను పేదరికం నుంచి పూర్తిగా బయటపడేలా చేసి ఆర్థికంగా నిలదొక్కుకొని సమాజంలో సగర్వంగా నిలబడటానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతోందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 98,408 బంగారు కుటుంబాలను 5,401 మంది మార్గదర్శులకు అనుసంధానం చేశామని వెల్లడించారు.

**వినూత్న కార్యక్రమాలకు కేరాఫ్ కలెక్టరేట్**

ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను చివరి మైలు వరకు చేరవేసేందుకు జిల్లా అధికార యంత్రాంగం వినూత్న కార్యక్రమాలు అమలుచేస్తోందని పేర్కొన్నారు. యువతలో సామాజిక బాధ్యత, సేవా దృక్పథాన్ని పెంపొందించడానికి వాసవ్య మహిళా మండలితో కలిసి వినూత్నంగా టైమ్ బ్యాంక్ కార్యక్రమాన్ని రూపొందించాం. స్వయం సహాయక సంఘాల మహిళలు తమ ఉత్పత్తులను గ్లోబల్ మార్కెట్‌కు సైతం తెలిగ్గా చేరవ చేసుకునేందుకు ఆధునిక సాంకేతికతను ఎలా ఉపయోగించుకోవాలనే దానిపై శిక్షణ ఇచ్చి, చేయిపట్టి నడిపించేందుకు ఏఐ ఫర్ షూర్ కార్యక్రమాన్ని జిల్లాలో ప్రారంభించాం. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఆవిష్కరించిన స్వర్ణాంధ్ర ఏ 2047 దార్శనిక ప్రణాళికకు అనుగుణంగా దశల వారీగా లక్ష్యాలను చేరుకునేందుకు జిల్లాస్థాయిలో ఇగ్నైట్ సెల్ పేరుతో వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించామని వివరించారు. స్వర్ణాంధ్ర లక్ష్యాలకు అనుగుణంగా అన్ని రంగాల్లోనూ 18.5 శాతం వార్షిక వృద్ధి లక్ష్యంగా పటిష్ట ప్రణాళికలు అమలుచేస్తున్నాం. వివిధ శాఖలకు సంబంధించి 315 కీలక ప్రగతి సూచికల్లో 83 స్కోరుతో రాష్ట్రంలోనే నెం.1గా జిల్లా నిలిచింది. ఇదే స్ఫూర్తితో ముందుకెళ్తూ ప్రతి సూచికలోనూ ముందంజలో నిలిచేందుకు కృషిచేస్తున్నాం. నియోజకవర్గాల దార్శనిక ప్రణాళికల పటిష్ట అమలుకు శ్రీకారంచుట్టామని పేర్కొన్నారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ తో స్టార్టప్‌లకు సరికొత్త ఊపు వస్తోంది. వినికిపాడులోని ఆర్‌టీఐహెచ్ స్పోక్ ద్వారా నా×, క్వాంటం వ్యాలీ, అగ్రిటెక్, హెల్త్ టెక్, ఫుడ్ టెక్, ఎడ్యూ టెక్ వంటి ఎమర్జింగ్ సాంకేతికతలను ప్రోత్సహించడమే కాకుండా ఆయా రంగాల్లో సుస్థిర ఉపాధి అవకాశాలను సొంతం చేసుకునేలా కృషిచేస్తున్నామన్నారు.

**ఇంకా ఏమన్నారంటే..**

– ఇండి గ్యాప్) సర్టిఫికేషన్ ప్రోగ్రాముతో అనుసంధానమైన గ్యాప్ పొలంబడి ద్వారా వ్యవసాయంలో అత్యుత్తమ విధానాలు అమలయ్యేలా చూస్తున్నాం. మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్, ఈ – పంట, వ్యవసాయ యాంత్రీకరణ, ఏపీఏఐఎంఎస్ యాప్ ద్వారా సమగ్ర వ్యవసాయ సాంకేతిక సమాచారాన్ని మొబైల్ ఫోన్ ద్వారా అన్నదాతలకు అందిస్తున్నాం.

– 2025–26 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి రికార్డు స్థాయిలో 24,650 మంది రైతుల నుంచి 1,81,963 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో 431 కోట్ల రూపాయలు 24 గంటల వ్యవధిలోనే జమచేయడం జరిగింది. ఎరువుల కొరత లేకుండా ప్రణాళికాయుత ఏర్పాట్లు చేశాం.

– ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త రావాలనేది ప్రభుత్వ ఆకాంక్ష. ఈ లక్ష్య సాధనకు ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కులతో పాటు ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్సు ల అభివృద్ధికి కృషిచేస్తున్నాం. దాదాపు 42 కోట్ల రూపాయలతో విజయవాడ సెంట్రల్, మైలవరం నియోజకవర్గాల్లో ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్సులతో పాటు జగ్గయ్యపేట నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కుకు గౌరవ ముఖ్యమంత్రి ఇప్పటికే శంకుస్థాపన చేశారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ స్ఫూర్తికి అనుగుణంగా వీటిని త్వరితగతిన పూర్తిచేసి అందుబాటులోకి తీసుకొస్తాం.

– ప్రాథమిక స్థాయి విద్యార్థుల్లో చదవడం, రాయడం, గణిత నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు 75 రోజుల కార్యాచరణ కార్యక్రమం, పదో తరగతిలో 100 శాతం ఉత్తీర్ణతకు 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలను అమలుచేస్తున్నాం.

– ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యసేవలపై అభిప్రాయాలు లేదా సమస్య ఉంటే నేరుగా కలెక్టర్ కు తెలియజేసేందుకు ఆసుపత్రుల్లో క్యూఆర్ కోడ్ వ్యవస్థను అందుబాటులో ఉంచాం. ఆసుపత్రుల్లో అందించే సేవలపై నిరంతర పర్యవేక్షణ ఉంటోంది.

– ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త సంకల్పాన్ని నెరవేర్చేందుకు రాష్ట్రంలో తొలిసారిగా కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నీతి ఆయోగ్ ద్వారా ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లిలో ఏర్పాటు చేసిన రూరల్ ఇంక్యుబేషన్, స్కిల్లింగ్ అండ్ ఆంత్రప్రెన్యూర్‌షిప్ (రైజ్) సెంటర్ ద్వారా జిల్లాలో అయిదు వేల మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తున్నాం.

– పీఎం సూర్యఘర్ పథకం కింద ఇప్పటివరకు 4,654 సర్వీసులు ఇచ్చాం. ఇందుకు వినియోగదారులకు 44 కోట్ల 16 లక్షల రూపాయలు రాయితీగా అందించాం. పీఎం కుసుమ్ కింద 15.5 మెగావాట్ల సౌర విద్యుత్తును ఉత్పత్తి చేసి 6,289 వ్యవసాయ విద్యుత్ సర్వీసులకు అందించేందుకు టెండర్లు పూర్తిచేసి పని మొదలుపెడుతున్నాం.

– పర్యాటకులకు అందుబాటు ధరల్లో సురక్షితమైన, సంతోషకరమైన విహారయాత్ర సేవలను అందించేందుకు ఆంధ్రా ట్యాక్సీ యాప్ ను అందుబాటులోకి తెచ్చాం. జిల్లాకు సంబంధించి ఒక రోజు, రెండు రోజులు, మూడు రోజులు, నాలుగు రోజుల పర్యాటక ప్యాకేజీలను అందుబాటులో ఉంచాం. పర్యాటకులకు సేవలందించేందుకు ఇప్పటికే ఔత్సాహిక యువతీయువకులకు గైడ్లుగా శిక్షణ ఇచ్చాం.

– ప్రతి కుటుంబం చిరునవ్వుతో ఉండడమే సంక్షేమ పాలన లక్ష్యం. రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు అభివృద్ధికి, మరోవైపు సంక్షేమానికి సమ ప్రాధాన్యమిస్తూ స్వర్ణాంధ్ర సాధన దిశగా అడుగులు వేస్తోంది. మహిళా సాధికారతకు సోపానంగా నిలుస్తున్న స్త్రీ శక్తి పథకాన్ని మన జిల్లాలోనే గౌరవ ముఖ్యమంత్రివర్యులు ప్రారంభించడం ఆనందకరం. ఈ పథకం సూపర్ సక్సెస్ తో ప్రయాణిస్తోంది. అదేవిధంగా ఆటో డ్రైవర్ సేవలో పథక ప్రారంభోత్సవానికి నగరం వేదికగా నిలవడం సంక్షేమానికి సరికొత్త అధ్యాయం.

– నవోదయం 2.0 కింద జిల్లాలోని 26 నాటు సారా ప్రభావిత గ్రామాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాం. గతేడాది ఆగస్టు 7న జిల్లాను నాటుసారా రహిత జిల్లాగా ప్రకటించాం. నాటుసారాపై ఆధారపడిన 88 మందికి 96 లక్షల రూపాయలతో ప్రత్యామ్నాయ జీవనోపాధి మార్గాలు చూపించేందుకు కృషిచేస్తున్నాం. మాదకద్రవ్య రహిత ఎన్‌టీఆర్ జిల్లా సాకారానికి సమన్వయ శాఖలు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో పనిచేస్తున్నాం. మాదక ద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించేందుకు విద్యాసంస్థల్లో ఈగల్ క్లబ్‌లు ఏర్పాటుచేశాం.

– రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ ద్వారా జిల్లాలో ఇప్పటివరకు మొత్తం దాదాపు 54 వేలకు పైగా అర్జీలు ప్రజల నుంచి స్వీకరించాం. 99 శాతం అర్జీలను అర్జీదారులు సంతృప్తి చెందేలా నిర్దిష్ట గడువులోగా సమస్యను పరిష్కరిస్తున్నాం. నియోజకవర్గాల స్థాయిలో ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా జిల్లాస్థాయిలో రెవెన్యూ క్లినిక్ ఏర్పాటు చేశాం. అందరి సహకారం, భాగస్వామ్యంతో మన జిల్లా సర్వతోముఖాభివృద్ధి, సర్వజన సంక్షేమాలతో ప్రగతి పథాన మరింత ముందుకు సాగాలని కాంక్షిస్తున్నాంటూ కలెక్టర్ లక్ష్మీశ తన ప్రసంగాన్ని ముగించారు. వేడుకల్లో 20 సూత్రాల కార్యక్రమ అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మన్ ఫరూఖ్ షుబ్లీ, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి, డీసీపీలు తిరుమలేశ్వర రెడ్డి, లక్ష్మీనారాయణ, కె.జి.వి.సరిత, ఎ.బి.టి.ఎస్.ఉదయరాణి, కృష్ణ ప్రసన్న, ఎస్.వి.డి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణాజిల్లాలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

(మొదటిపేజీ తరువాయి)



కలెక్టర్ డి.కే. బాలాజీ సిబ్బందిచే గౌరవ వందనం స్వీకరించి అనంతరం జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు. కలెక్టర్ జాతీయ పతాక ఆవిష్కరణ అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. పెరేడ్ నిర్వహణకు పెరేడ్ కమాండర్ అనుమతి కోరిన అనంతరం జిల్లా ఎస్పీతో కలిసి పరేడ్ గ్రౌండ్స్‌లో పెరేడ్ వీక్షణ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక పరిశీలన వాహనంలో ప్లాటూన్ వారిగా పరేడ్ టర్న్ ఔట్‌ను పరిశీలించారు.పరేడ్ కమాండర్ ఆర్‌ఐ అనుమతి పొంది ప్రదర్శించిన కవాతు కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ డి.కే. బాలాజీ తన సందేశాన్ని అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, వాటి లబ్ధిదారుల వివరాలు, ప్రజలపై అవి చూపుతున్న సానుకూల ప్రభావాలను ఆయన సవివరంగా వివరించారు. విభిన్న ప్రభుత్వ శాఖలకు చెందిన శకటాల ప్రదర్శన జరిగింది. శకటాలు ప్రభుత్వ పథకాల ప్రతిపాదనలు, ప్రగతిని చాటుతూ అందరినీ ఆకర్షించాయి. ఈగల్ టీం వారు ప్రదర్శించిన స్కిట్ అందరినీ ఆకర్షించింది. అనంతరం పోలీస్ జాబిలాల ప్రదర్శన ఆద్యంతం అందరినీ అలరించింది క్రమశిక్షణ మారుపేరుగా పోలీస్ సాగిలాల పనితీరు చూపరులను ఆకట్టుకుంది. పాఠశాల విద్యార్థులు దేశభక్తి గీతాలతో కూడిన నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఆద్యంతం ఆనందపరిచాయి. ఆ ప్రదర్శనలు విద్యార్థుల ప్రతిభను చాటటమే కాక, కార్యక్రమానికి ఓ ప్రత్యేకమైన శోభను చేకూర్చాయి. సాంస్కృతిక ప్రదర్శనల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులను కలెక్టర్ అందజేశారు. విభిన్న శాఖలలో అత్యుత్తమ సేవలు అందించిన అధికారులకు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు.వేడుకల చివరలో కలెక్టర్,ఎస్పీ, ఇతర అతిథులు వివిధ శాఖల స్టాల్స్‌ను సందర్శించి, అందులో ప్రదర్శించబడిన పథకాల వివరాలను పరిశీలించారు.పోలీసు శాఖ తరపున మొత్తం 96 మంది పోలీసు అధికారులు సిబ్బంది ప్రశంసా పత్రాలు కలెక్టర్, ఎస్పీ చేతులమీదుగా అందుకున్నారు.

# రైతుల సంక్షేమానికి సహకార సంఘాలు పెద్దపీట వేయాలి

## ఎమ్మెల్యే కుమార్ రాజా



**పెదపారుపూడి మేజర్ న్యూస్ :** రైతుల సంక్షేమానికి వ్యవసాయ సహకార పరపతి సంఘాలు పెద్దపీట వేయాలని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా విజ్ఞప్తి చేశారు. రైతులకు సకాలంలో రుణాలు అందించడం, విత్తనాలు, ఎరువులు సరఫరా చేయడం వంటి పనులు చేపట్టడం ద్వారా వారికి తగినంత సహకారం అందిస్తేనే సహకార సంఘాల నాణ్యత పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. మండల కేంద్రమైన పెదపారుపూడిలోని శ్రీ నాగేశ్వరాయ ప్రాథ మిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర అందించడం, అలాగే రైతులు పం డించిన ధాన్యాన్ని కొనుగోలు చేసి 24 గంటల్లోగా వారికి నగదు చెల్లించడం వంటి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. అంతేకాక సకాలంలో పొలాలకు సాగు నీరు అందించేందుకు కాలువల మరమ్మతుల పనులను కూడా చేపట్టామ న్నారు. రైతులను భాగస్వామ్యం చేస్తూ నీటి సంఘాలను ఏర్పాటుచేసి వాటికి కూడా పాలకవర్గాలను నియమించడం జరిగిందన్నారు. తద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. తమకూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. సంఘం నూతన పాలకవర్గం రైతులకు అందుబాటులో ఉంటూ వారి అవసరాలను తీర్చే విధంగా ఉండాలని పాలకవర్గ సభ్యులకు ఆ యన సూచించారు. ఈ సందర్భంగా సహకార సంఘం అధ్యక్షునిగా పాలడు గు అమర్ బాబు, పాలకవర్గ సభ్యులుగా నాగనబోయిన శ్రీనివాసరావు, వై.మ ణికంఠ శివప్రసాద్‌లతో ఎమ్మెల్యే కుమార్ రాజా ప్రమాణ స్వీకారం చేయించా రు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చలసాని రమేష్ చౌదరి(చంటి), ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు, పార్టీ సీనియర్ నాయకులు సూరపనేని వెంకట సత్యనారాయణ, గౌరిపర్తి రవికుమార్, చిలకా ఆంజనేయులు, పునుకొల్లు శివరామ ప్రసాద్, నాగనబోయిన గాంధీలతో పాటు పలువురు రైతులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగడమే లక్ష్యం

## ఎమ్మెల్యే కుమార్ రాజా





**పెదపారుపూడి మేజర్ న్యూస్ :** మహిళలు ఆర్థికంగా, సామాజి కంగా అభివృద్ధి చెందటమే ల క్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని పామర్రు శాసనస భ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొ న్నారు. గ్రామీణ మహిళలు, స్వయం సహాయక సంఘాల నాయకులకు నైపుణ్యాలు, ఆర్థిక నిర్వహణ, సామాజిక అంశాలపై శిక్షణ ఇచ్చేందుకు నూతనంగా శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. మండల కేంద్రమైన పెదపారుపూడి లోని వెలుగు కార్యాలయంలో కమ్యూనిటీ నిర్వహణ శిక్షణా కేంద్రం (సిఎంటిసి)ను గుడివాడ శాసనసభ్యులు వెనిగండ్ల రాముతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల యువతీ యువకులకు, మహిళలకు ఆధునిక సాంకేతిక నైపుణ్యం అందించేందుకు అవసరమైన శిక్షణను అందించాలనే లక్ష్యంతో ఈ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని ప్రతి ఒక్కరు సద్వినియోగపరచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి వై.హరిహరనాథ్, ఐబి డిపిఎం సత్యభామ, బ్యాంకు లింకేజీ డిపిఎం మధు, ఎపిఎం మహంకాళిరావు, జిల్లా సమైఖ్య అధ్యక్షురాలు బంగారమ్మ, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చలసాని రమేష్ చౌదరి(చంటి), ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు, పార్టీ నాయకులు సూరపనేని వెంకట సత్యనారాయణ, బుక్ కీపర్లు, సీసీలు, మండలంలోని గ్రామ సమైక్యల అధ్యక్షులు, డ్వాక్రా సంఘాల నాయకులు, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్‌ఆర్ఐలకు స్ఫూర్తిప్రదాత గొర్రెపాటి రంగనాధబాబు







**ఘంటసాల, మేజర్ న్యూస్ :** జన్మభూమి అభివృద్ధికి దోహదపడాలని భావించే ఎన్‌ఆర్ఐలకు స్ఫూర్తిప్రదాత గొర్రెపాటి రంగనాధబాబు అని అవనిగడ్డ ఎమ్మెల్యే డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ అన్నారు. సోమవారం ఘంటసాల లో ప్రవాస భారతీయులు గొర్రెపాటి రంగనాధబాబు - ఇందిర దంపతులు గొర్రెపాటి వెంకట్రాయులు - ఉదయ భాస్కరమ్మ ట్రస్ట్ స్థాపించి నలభై ఏళ్లలో ఘంటసాల, చల్లపల్లి మండలాల్లో రూ.12కోట్ల విలువైన సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహించిన సందర్భంగా వారిద్దరికీ ఘన సన్మాన కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేసి వారిని ఘనంగా సన్మానించారు. బుద్ధప్రసాద్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు విద్యాభ్యాస ఖర్చులు ఆర్థిక భారమై ఏ ఒక్కరూ విద్యకు దూరం కాకూడదనే సత్సంకల్పంతో రంగనాధబాబు గొర్రెపాటి ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థులకు ప్రతి ఏటా లక్షలాది రూపాయలు స్కాలర్ షిప్స్ అందిస్తున్నారని, పేద విద్యార్థులను ఆదుకుంటున్న అమృత హస్తంగా ఖ్యాతి పొందారన్నారు. విద్యా సేవ మాత్రమే కాకుండా ఉన్నత ఆశయాలతో ఎస్సీ కాలనీల్లో సామాజిక భవనాల నిర్మాణం, వెయ్యి మరుగుదొడ్ల నిర్మాణం, పేదల గృహ నిర్మాణానికి ఆర్థిక సహాయం, త్రాగునీటి సరఫరా, ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ మాత్రమే కాకుండా ఈ ప్రాంత రైతుల కోసం గుండేరు మేజర్ డ్రైనేజీపై బెడ్ రెగ్యులేటర్ నిర్మించి ఈ ప్రాంత రైతులకు మేలు చేశారన్నారు. ఈ గ్రామ విశిష్టతకు నిదర్శనంగా నిలిచేలా శయన బుద్ధ ప్రాజెక్టు నిర్మాణానికి విలువైన రెండు ఎకరాల స్థలం ప్రభుత్వానికి ఉచితంగా ఇవ్వటమే కాకుండా, ముఖ్యమంత్రి సహాయ నిధికి క్రమంతప్పకుండా విరాళాలు అందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వపరంగా తాము కూడా ఘంటసాల గ్రామానికి పూర్వం కంటే మిన్నగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన శయన బుద్ధ ప్రాజెక్టు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. దేవరకోట - ఘంటసాల రోడ్డు నిర్మాణం వేగవంతం చేశామన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఎదురైన ముంపు సమస్య పునరావృతం కాకుండా గుండేరు మేజర్ డ్రైనేజీలో కిక్కిస, తూటికాడ, గుర్రపు డెక్క తొలగించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గొర్రెపాటి నవనీతకృష్ణ సేవలు స్మరించుకున్నారు. ముందుగా బొమ్మల సెంటరులో స్వర్గీయ నవనీతకృష్ణ విగ్రహానికి నివాళులు అర్పించారు. గొర్రెపాటి ట్రస్ట్ సేవా కార్యక్రమాల శిలాఫలకాలను ఎమ్మెల్యే చేతులమీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో రంగనాధబాబు కుమార్తెలు పల్లవి, మాధురి, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ, సర్పంచ్ వెంకటేశ్వరమ్మ, ఎస్ఐ వేమన చందన, గ్రామ ప్రముఖులు, గొర్రెపాటి ట్రస్ట్ ప్రతినిధులు, పాల్గొన్నారు.





## నూతన వస్త్ర బహుకరణ వేడుకలలో ఎమ్మెల్యే

**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అలినఖిపాలెం గ్రామం లో జరిగిన మీర్జా అలి హైదర్ మనుమరాలి నూతన వస్త్ర బహుకరణ వేడు కలలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా చిన్నారిని ఆశీర్వదించి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాజులపాటి శ్రీనివాస రావు, కృష్ణాపురం డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ నాదెళ్ళ సుబ్రహ్మణ్యం, తెలు గుదేశం పార్టీ నాయకులు మైనేని వెంకట నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో రూ.20వేల విలువైన సరుకులు పంపిణీ



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** యుఎస్ఏకి చెందిన పాలపర్తి సాయి నిఖిల్ పుట్టినరోజు సందర్భంగా చల్లపల్లి నిమ్మలతోటలోని సీయోను వృద్ధాశ్రమం లో అనాథ వృద్ధులకు భోజనం, అల్పాహారం తయారుకోసం రూ.20వేల విలువైన నిత్యవసర సరుకులను వితరణగా అందించారు. డీసీ ఛైర్మన్ నిడ మానూరి దిలీప్ కుమార్ చేతుల మీదుగా ఆశ్రమ నిర్వాహకులకు అందిం చారు. ఈ కార్యక్రమంలో చల్లపల్లి ఉప సర్పంచ్ ముమ్మనేని నాని, టీడీపీ నేతలు యార్లగడ్డ శ్రీనివాసరావు, మోర్ల శివ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నారా లోకేష్‌ని కలిసిన టీడీపీ నేత తాడికొండ చిన్నా

### లోకేష్‌కు 'దివిసీమ గాంధీ' పుస్తకాన్ని అందజేసిన తేజేంద్ర కుమార్..



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** దావోస్ పర్యటనను విజయవం తంగా ముగించుకుని స్వదేశానికి వచ్చిన యువనేత, విద్యా, ఐటీ శా ఖ మంత్రి నారా లోకేష్ని గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయంలో రాష్ట్ర తెలుగు యువత నాయకులు తాడికొండ వెంకటేశ్వరరావు (చి న్నా) మర్యాదపూర్వకంగా కలిశారు. తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా) తన యుడు తేజేంద్ర కుమార్ రచించిన "దివిసీమ గాంధీ మండలి వెంకట కృష్ణా రావు " అనే పుస్తకాన్ని నారా లోకేష్కి తేజేంద్ర కుమార్ అందజేశారు. తేజేంద్ర కుమార్‌ను అభినందిస్తూ, భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని లోకేష్ ఆకాంక్షించారు. యువ నాయకులు మాదాసు వినయ్, మత్తి శ్రీను, ఆరేపల్లి డాంగే కుమార్ ఉన్నారు.

## నోరి దత్తాత్రేయకు బుద్ధప్రసాద్ అభినందనలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** పద్మభూషణ్ పురస్కారం అందుకోబోతున్న ప్రపంచ ప్రసిద్ధ క్యాన్సర్ నిపుణులు డాక్టర్ నోరి దత్తాత్రేయకు అవనిగడ్డ ఎమ్మెల్యే మండ లి బుద్ధప్రసాద్ సోమవారం ఒక ప్రకట నలో అభినందనలు తెలిపారు. అవని గడ్డలో మండలి వెంకట కృష్ణారావు తెలుగు వైభవ పురస్కారాన్ని వారికందించే అవకాశం తమకు కలిగింద న్నారు. ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండే మహోన్నత వ్యక్తిత్వం వారిదని తెలిపారు. తెలుగు జాతికి వైద్యరంగంలో విశేష ఖ్యాతి సముపార్జించిన దత్తాత్రేయను గుర్తించి పద్మభూషణ్ అవార్డుతో గౌరవించినందుకు భారత ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## వైభవోపేతంగా శ్రీ వేంకటేశ్వరుని ఊంజల సేవ



**గుడ్లవల్లేరు జనవరి 26 మేజర్ న్యూస్ :** భూ సమేత శ్రీ వేంకటేశ్వ రాలయంలో స్వామివార్ల ఉత్సవ మూర్తు లకు మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమి టెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మక ర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఆల య పండితులు వేద మంత్రోచ్ఛరణ నడుమ ఊంజల సేవను చేపట్టారు. అ నంతరం ప్రత్యేక పూజల్ని నిర్వహించారు. కార్యక్రమంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు. ఆలయ నిర్వాహ కులు కె.బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా వాడవాడలా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



### కోడూరు పోలీస్ స్టేషన్‌లో..

**కోడూరు మేజర్ న్యూస్ :** కోడూరు పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ ఐ, కే చాణిక్య, ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. స్టేషన్ ఆవరణలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ, చిత్రపటాలకు పూలమాలలు వేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోడూరు ఎస్ ఐ చాణిక్య మాట్లాడుతూ మనల్ని మనం పరిపాలించుకునేదుకు రూపొందించుకున్న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజును గణతంత్ర దినోత్సవం ( రిపబ్లిక్ డే) గా జరుపుకుంటున్నామని ఎస్ ఐ కే చాణిక్య తెలిపారు.

### వత్సవాయి మండల పరిషత్ కార్యాలయంలో ...



**వత్సవాయి మేజర్ న్యూస్:** గణతంత్రదినోత్సవ వేడుకలు మండల పరిషత్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్. రాంబాబు, ఎంపీపీ కొలుసు రమాదేవి జెండావందనం చేసారు. ఈ కార్యక్రమం లో జడ్పిటిసి సభ్యులు యేసపోగు దేవమణి, వైస్ ఎంపీపీ కొలకపోగు వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ సభ్యులు, వత్సవాయి గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, డిప్యూటీ ఎంపీడీవో పి మాధవి, మండల విద్యాశాఖ అధికారి ఎల్ నాగరాజు, డిప్యూటీ ఎంపీడీఓ జి. శ్రీనివాసరెడ్డి, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, మండల జీఎస్‌డబ్ల్యూఎస్ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

### పి.నైనవరం ఎంపియుపి స్కూల్లో..



**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్ :** మండలం పి. నైనవరం గ్రామం ఎం పి యు పి స్కూల్లో ప్రధానోపాధ్యాయుడు బట్ల పెనువర్తి దామోదరం ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జండా వందన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడో తరగతి చదువుతున్న బూసి దివ్య వీర నారి ఝాన్సీలక్ష్మీబాయి పాత్రలో తనదైన మాటలతో అక్కడ ఉన్న వారందరినీ ఆకర్షించే విధంగా మాట్లాడింది.నైనవరం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బెజవాడ రామకృష్ణ మాట్లాడుతూ.. ముందుగా వచ్చిన వారందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కులమతాలకు అతీతంగా భారత రాజ్యాంగం నిర్మించబడిందని రాజ్యాంగాన్ని నిర్మించడానికి ఎన్ని ఆటంకాలు వచ్చినా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ని స్ఫూర్తిగా తీసుకొని పిల్లలందరూ గొప్ప గొప్ప చదువులు చదవాలని ఈ సందర్భంగా మాట్లాడటం సంతోషంగా ఉందని తెలియజేశారు. గ్రామ సర్పంచి బట్ట చిన్నబ్బాయి మాట్లాడుతూ స్కూల్ పిల్లలందరికీ, గ్రామ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. యూనిట్ ఇంచార్జీ షేక్ బాబీ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం అంటే భారత రా జ్యాంగంలో కులమతాలకు అతీతంగా అందర్నీ సమానంగా గౌర వించే విధంగా రూపించబడిందని, ఈ రోజు మాట్లాడే అదృష్టం కలిగిందని చెప్పారు. అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయుడు బట్ల పెనువర్తి దామోదరం, స్కూల్ ఉపాధ్యాయులు, గ్రామ ఉప సర్పంచి శ్రీను, వెంకటేశ్వర రావు, అప్పారావు,దావు హనుమంతరావు,ఖాజావలి, సచివాలయ సిబ్బంది ప్రియాంక,మీన,, గ్రామస్తులు పాల్గొన్నారు.



### అంబాపురం పంచాయతీలో ....

**విజయవాడ రూరల్ మేజర్ న్యూస్ :** విజయవాడ రూరల్ మండలం అంబాపురం గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని గ్రామ సచివాలయ, గ్రామపంచాయతీ సిబ్బంది సమక్షంలో పంచాయతీ కార్యదర్శి దేవరపల్లి శ్రీనివాసరావు గ్రామ పంచాయతీ సర్పంచ్ గండికోట ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. మాజీ ఎంపీపీ తోడేటి రూబెన్, సర్పంచ్ గండికోట సీతయ్య, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మండల రాజేష్ మాట్లాడుతూ.. అంబాపురం గ్రామ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి దేవరపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీ జోగా మల్లీశ్వరి,తెలుగుదేశం పార్టీ సీనియర్ గ్రామ ఎస్సీ సెల్ నాయకులు చిలువూరి ప్రభాకర్ రావు, యడ్లపల్లి వసంత్ కుమార్,బాడిశ వెంకటేశ్వర రావు, సిద్దెల రాజా, డిజిటల్ అసిస్టెంట్ దారా శివ,వెల్ఫేర్ అసిస్టెంట్ సౌజన్య, ఏఎన్ఎం జయ లక్ష్మి, మహిళా పోలీస్ కల్యాణి, వెటర్నరీ అసిస్టెంట్ బల్లెం నాగేంద్ర బాబు, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఆశావర్కు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### ఎఎఎన్ఎమ్ & వివిఆర్ఎస్ఆర్ హైస్కూల్‌లో...




**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్:** స్థానిక గుడ్లవల్లేరు ఎఎఎన్ఎమ్ & వివిఆర్ఎస్ఆర్ గుడ్లవల్లేరు హైస్కూల్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజ్ డైరెక్టర్ డాక్టర్ పి. సిద్దయ్య ముఖ్యఅతిథిగా విచ్చేసి జెండా ఎగురవేసి విద్యార్థులను ఉద్దేశించి ఏ రంగం ఎంచుకున్న ఏవిధంగా అభివృద్ధి చెందాలో విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పలు రకాల అంశాల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. కిండర్ గార్డెన్ చిన్నారులు ప్రదర్శించిన నెహ్రూ నుండి మోడీ వరకు14 మంది ప్రధానమంత్రుల వేషధారణ ప్రేక్షకులను అలరించింది. దేశ భక్తి పాటలు, నృత్యాలు, మార్చ్ ఫాస్ట్ అందర్నీ అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సి పాల్ వి. ఎ.కుంజుమన్, వైస్ ప్రిన్సిపాల్ జి.ఎమ్ సత్యబాబు, డైరెక్టర్ శ్రీనివాస మూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

### లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో..



**మైలవరం, మేజర్ న్యూస్ :** స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఫీజికల్ డైరెక్టర్స్, యన్. యస్. యస్. యూనిట్, ఎన్.సి.సి ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లకిరెడ్డి జయప్రకాష్ రెడ్డి కో-ఫౌండర్ & హానరరీ ఛైర్మన్, ముఖ్య అతిథిగా విచ్చేసి జెండాను ఆవిష్కరించారు. ప్రెసిడెంట్ జి.శ్రీనివాస రెడ్డి మాట్లాడారు. అనంతరం ఎన్ సి సి,ఆర్మీ, విభాగంనకు చెందిన విద్యార్ధినులు, కళాశాల భద్రతా సిబ్బంది మార్చ్ ఫాస్ట్‌ను ప్రదర్శించారు. స్ఫూర్తి క్లబ్ వారు నిర్వహించిన వ్యాస రచన, డెబిటింగ్ లాంటి వివిధ పోటీలను నిర్వహించి, అందులో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రెసిడెంట్.జి.శ్రీనివాస రెడ్డి, ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్, డీన్స్, వివిధ విభాగాధిపతులు, గోగులమూడి సాంబశివారెడ్డి, ఫిసికల్ డైరెక్టర్స్.యమ్.బేబీ రాణి, ఎస్.దుర్గా రెడ్డి,, యన్.యస్.యస్.ప్రోగ్రామ్ అధికారి.బి.శివ హరి ప్రసాద్, ఎన్.సి.సి.ఇన్ ఛార్జ్.ఆర్.పవిత్ర, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

### ఏ.కొండూరు పోలీస్ స్టేషన్‌లో...



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్ :** 77వ గణతంత్ర వేడుకలను మండల కేంద్రమైన ఏ కొండూరు పోలీస్ స్టేషన్‌లో స్టేషన్ హౌస్ ఆఫీసర్ గంధం మహాలక్ష్మణుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్ ఐ గంధం మహాలక్ష్మణుడు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో పోలీస్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

### ఘంటసాలలో రెపరెపలాడిన త్రివర్ణ పతాకం



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన ఘంటసాల మండల ప్రజా పరిషత్కార్యాలయంలోఎంపీపీ వేమూరి రజినీ కుమారి అధ్యక్షతన 77వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీటీసీ కొలుసు ఝాన్సీ లక్ష్మి, ఎంపీడీఓ డి.సుబ్బారావు, ఏవో కేజే.శ్రీనివాస చంద్, డిప్యూటీ ఎంపీడీఓలు కె.వెంకటేశ్వరరావు, వై.శివరామకృష్ణ, సీనియర్ అసిస్టెంట్ వి.శ్రీనివాసరావులు మహాత్మా గాంధీ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎంపీడీఓ సుబ్బారావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహసిల్దార్ వి విజయప్రసాద్ ఆధ్వర్యంలో, ఘంటసాల పోలీస్ స్టేషన్లో ఎస్సై వేమన చందన ఆధ్వర్యంలో, ఘంటసాల పాలెం పంచాయితీలో సర్పంచ్ రజిని ఆధ్వర్యంలో, చినకల్లేపల్లిలో సర్పంచ్ గుత్తికొండ రామారావు ఆధ్వర్యంలో, బి.ఎస్.పి. అధ్యక్షులు గుంటూరు నాగేశ్వరావు మండలపార్టీ అధ్యక్షుడు కంచర్ల మురళీమోహన్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బండ్రపల్లి ప్రభాకర్ రావు, పాపవినాశనం గ్రామపంచాయతీ సర్పంచ్ అనిత ఆధ్వర్యంలో, తెలుగురావు పాలెం సర్పంచ్ ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో, కృషి విజ్ఞాన కేంద్రంలో సమన్వయకర్త డాక్టర్ సుధారాణి ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. ఉపాధ్యాయులు, ఉపాధిహామీ పథకం, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### హనుమాన్ జంక్షన్ ఎస్ఐ సురేష్‌కు ప్రశంస పత్రం



**హనుమాన్ జంక్షన్, మేజర్ న్యూస్ :** మచిలీపట్నంలో సోమవారం నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ జిల్లా స్థాయి వేడుకల్లో హనుమాన్ జంక్షన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సురేష్‌కు విశిష్ట గౌరవం లభించింది. విధి నిర్వహణలో చూపిన నిబద్ధత, క్రమశిక్షణతో పాటు ప్రజా భద్రత పరిరక్షణలో అందించిన సేవలను గుర్తించిన జిల్లా యంత్రాంగం ఆయనను ప్రశంసించింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాలాజీ, జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు చేతుల మీదగా ఎస్ఐ సురేష్‌కు ప్రశంస పత్రాన్ని అందజేసి అభినందించారు. అలాగే హనుమాన్ జంక్షన్‌కు చెందిన ప్రముఖులు ఆయనను ప్రత్యేకంగా అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

### ఎస్ఐ శ్రీనివాసరావుకు ప్రశంస పత్రం



**హనుమాన్ జంక్షన్, మేజర్ న్యూస్ :** మచిలీపట్నంలో జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సంద ర్భంగా వీరవల్లి పోలీస్ స్టేషన్‌లో గత వారం వరకు ఎస్ఐగా విధులు నిర్వహిం చి, ప్రస్తుతం గన్నవరం ట్రాఫిక్ ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న శ్రీనివాసరావుకు జిల్లా యంత్రాంగం ప్రశంస పత్రాన్ని ప్రదానం చేసింది. వీరవల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా పనిచేసిన కాలంలో శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిం చడం, విధి నిర్వహణలో చూపిన అంకితభావాన్ని గుర్తించి జిల్లా కలెక్టర్ చేతుల మీదగా ఈ ప్రశంస పత్రాన్ని అందజేశారు.

### సేవకు దక్కిన అరుదు ఐన గౌరవం



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని రామ చంద్రాపురం గ్రామానికి చెందిన తెదేపా నాయకులు గడ్డి కృష్ణారెడ్డికి జిల్లా ఉత్తమ మార్గదర్శి అవార్డును సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా, విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్ వి రాజశేఖర్ చేతుల మీదగా ఉత్తమ మార్గదర్శి అవార్డును అందించడం జరిగిందని గడ్డి కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగాఉత్తమ మార్గదర్శి అవార్డుకు ఎంపిక చేసిన జిల్లా కలెక్టర్ లక్ష్మీ శాఖ ఆయన అభినందనలు తెలియజేశారు.

### నున్నలో గణతంత్ర వేడుకలు..



**విజయవాడ రూరల్ మేజర్ న్యూస్ :** విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామంలో అనేకచోట్ల గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. నున్న గ్రామంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ పంచాయతీ కార్యదర్శి కోట సురేష్ ఆధ్వర్యంలో జండా ఎగరవేసి అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 77 సం. వయస్సు గల సీనియర్ సిటిజన్స్ లను శాలువాలతో, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యార్కా రెడ్డి నాగిరెడ్డి, గ్రామపంచాయతీ సర్పంచ్ కాటూరి సరళ, సుబ్రహ్మణ్యం రాజు, ఉపసర్పంచ్ బ్రహ్మానంద రెడ్డి,టీడీపీ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,కోటి రెడ్డి, ముత్తరెడ్డి, పంచాయతీ వార్డ్ సభ్యులు, సీనియర్ జర్నలిస్ట్ గుంటకా రంగా రెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది సచివాల సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు. అలాగే అన్న గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వ హించబడ్డాయి. పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు డి.గోపీ నాథ్ జాతీయపతాక ఆవిష్కరణ చేశారు. కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా విజయవాడ రూరల్ మండల ఎమ్.పి.పి. సిహెచ్.ప్రసన్న కుమారి హాజరై మన పాఠశాల జిల్లా స్థాయి స్వచ్ఛ్ ఏవమ్ హరిత్ విద్యాలయ రేటింగ్ 2025-26 అవార్డ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జిల్లా కలెక్టర్ చేతులమీదుగా అందుకుంటున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియచేశారు. విద్యార్థులు ఉత్తమ విలువలు కలిగి క్రమశిక్షణతో ఉండాలని అన్నారు. కార్యక్రమంలో కృష్ణాజిల్లా పరిషత్ వారి సహకారంతో పదవ తరగతి విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించే ఉద్దేశ్యంతో తయారుచేసిన ప్రేరణ స్ఫూర్తి...భవితకు భరోసా మెటీరియల్ విద్యార్థులకు అందచేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాటూరి సరళ, పంచాయితీ కార్యదర్శి కె.సురేష్,ఎమ్.పి.టి.సి.సభ్యులు బి.సరోజిని, పత్తిపాటి నాని, వార్డు మెంబర్స్ ఎస్.ఎమ్.సి ఛైర్మన్ గడ్డం కుమార్, ఎస్.ఎమ్.సి. కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు మొదలైన వారు హాజరైనారు.

### ఉత్తమ సేవలకు గాను సేవా పురస్కారం



**గంపలగూడెం మేజర్ న్యూస్ :** తిరువూరు నియోజకవర్గంలో గల గంపలగూడెం మండలం పెనుకొల ను గ్రామ సచివాలయం -2 లో గ్రామ రెవెన్యూ అధికారిగా ఉత్తమ సేవలను అందిస్తూ గుర్తింపు పొందిన విఆర్వో సిహెచ్ త్రివేణి కి 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి లక్ష్మీ షా చేతుల మీదగా ఉత్తమ సేవలకు గుర్తిం పుగా ఉత్తమ సేవా పురస్కార అవార్డు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆమెకు జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపి అభినందించడం జరిగింది. ఉత్తమ పరిష్కారం అందుకున్న వీఆర్వో సిహెచ్ త్రివేణి ను సహచర రెవెన్యూ అధికారులు సిబ్బంది గ్రామ ప్రజలు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



### మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ..

**విస్సన్నపేట మేజర్ న్యూస్:** విస్సన్నపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జెండాను ఎగరవేసిన మండల ప్రజా పరిషత్ అధికారి చేకు చిన్నరాట్నాలు ఎంపీపీ గద్దల మల్లయ్య మాజీ వైస్ ఎంపీపీ ఓలేటి దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ జిల్లా విజయవాడలో జరిగిన 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఎన్టీఆర్ జిల్లాలో ఉత్తమ పనితీరు కనబరచడంతో ఎన్.సి.సి (లక్షర)8 ఎయిర్ ఎస్ క్యూ ఎన్, ఎన్ సి సి పటాన్ ఖాసిం ఖాన్‌కు కలెక్టర్ జి.లక్ష్మీశా,పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు చేతుల ఉత్త మ అవార్డు అందుకున్న పటాన్ ఖాసిం ఖాన్.

### కోడూరు జనసేన పార్టీ ఆఫీసులో..



**కోడూరు మేజర్ న్యూస్ :** కోడూరు కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరగటం విశేషం. భారతదేశ చరిత్రలో జనవరి 26 కి ఒక విశిష్టత ఉంది 1947 మనకు స్వతంత్రం వచ్చినప్పటికీ మనకంటూ ఒక సొంత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజునే మనం గణతంత్ర దినోత్సవం ( రిపబ్లిక్ డే) గా జరుపుకుంటాం. ఇంకా ఎన్నో విశేషాలు ఉన్నాయి.. ఈ కార్యక్రమంలో మాద్రే గంగయ్య కోడూరు జనసేన మండల పార్టీ అధ్యక్షులు, ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, జనసేన సీనియర్ మహిళ నాయకురాలు కొండవీటి సునీత,కోడూరు పిఎసిఎస్ చైర్మన్ పుతబోయిన కరుణ్ కుమార్, మాజీ కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్, ముద్దినేని చంద్రరావు, మాజీ డిసి వైస్ ప్రెసిడెంట్ కాగిత రామారావు, కోడూరు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బడే గాంధీ, లైన్స్ క్లబ్ చైర్మన్ పూతబోయిన సీతారత్న సాయి బాబు, పూతబోయిన రత్నకుమార్, జరుగు పోతురాజు, బచ్చు పూర్ణచంద్రరావు, పరిస వెంకటేశ్వరరావు, మాజీ డిసి చైర్మన్ గుడిసె సూర్యనారాయణ, బడే కృష్ణ, దివి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మంగళగిరి శ్రీనివాసరావు,, కూటమి నాయకులు పాల్గొన్నారు.

### క్వాంటం కంప్యూటర్ భవిషత్ తరాలకు ఉపయోగం




**చల్లపల్లి మేజర్ న్యూస్:** క్వాంటం కంప్యూటర్ భవిష్యత్ తరాలకు ఎంతగానో ఉపయోగ పడుతుం దని ఆంధ్రప్రదేశ్ రా ష్ట్ర క్వాంటం మిషన్ డైరెక్టర్ సి.వీ. శ్రీధర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. హైస్కూలు ప్రిన్సిపల్ మధుసూదన రావు ఆధ్వర్యంలో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ జాతీయ జెం డాను ఎగురవేశారు. శ్రీధర్ ను నిర్వాహకులు ఘనంగా సత్కరించి, జ్ఞప్తికను అందజేశారు. తొలుత నందమూరి తారక రామారావుకు శ్రీధర్ పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్ పి.వెంకటేశ్వర్లు, నారా లోకేష్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు యార్లగడ్డ శ్రీనివాసరావు, చల్లపల్లి గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ ముమ్మనేని నాని, డి.సీ చైర్మన్ నిడమానూరి దిలీప్ కుమార్, తెలుగు యువత కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు మోర్ల శివ, రైతు నాయకులు వేమూరి రమేష్ లతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



### ఉంగుటూరులో..

**గన్నవరం, మేజర్ న్యూస్ :** ఉంగుటూరు మండలం ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఈ. సత్యకుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించి, దేశ గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ఎంపీపీ సరోజినీ గణతంత్ర దినోత్సవ విశిష్టతను వివరించి, దేశ సమగ్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, ఏవో ప్రసాద్, విస్తరణ అధికారి దిలీప్‌తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని జాతీయ పతాకానికి ఘనంగా నివాళులు అర్పించారు.

### తహసీల్దార్ కార్యాలయంలో...



**గన్నవరం, మేజర్ న్యూస్ :** ఉంగుటూరు మండలం తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ జే. విమల కుమారి జాతీయ జెండాను ఆవిష్కరించి, గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్, వీఆర్వోలు, వీఆర్ఎలతో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొని జాతీయ పతాకానికి ఘనంగా నివాళులు అర్పించారు.

### కలెక్టర్ చేతుల మీదగా అధికారులకు ప్రశంసా పత్రాలు



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** మచిలీపట్నంలో జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన పలువురు అధికారులకు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ చేతులు మీదగా సోమవారం ప్రశంసా పత్రాలను అందుకున్నారు. వారిలో తహసిల్దార్ కార్యాలయంలో ఏఎస్ఓగా పనిచేస్తున్న, అఖిల, వేములపల్లి విఆర్ఓగా పనిచేస్తున్న డి. మనీషా, రీ సర్వే డిటిగా పనిచేస్తున్న పి. శ్రీనివాసరావు, ఎంఈఓ మోమిన్, ఉత్తమ యోగ ఇన్స్ట్రక్టర్ గా శేష ప్రసన్న, ఆఫీస్ సభార్నెట్లు భలే రమేష్, నాగరాజులు జిల్లా మెజిస్ట్రేట్ డీకే బాలాజీ చేతుల మీదగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. వీర్ని పలువురు రాజకీయ నాయకులు, అధికారులు, శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

### ఘంటసాల మార్కెట్ యార్డులో..



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన ఘంటసాల మార్కెట్ యార్డ్‌లో 77 వ గణతంత్ర వేడుకలు ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా జాతీయ జెండాను ఎగురవేసి, బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కు పూలదండ వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం గణతంత్ర దినోత్సవం సందర్భంగా చెక్పోస్ట్ ఉద్యోగుల అందరికీ ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ యూనిఫామ్ అందించారు.

### డాక్టర్ యశస్వినికి జిల్లా స్థాయి ఉత్తమ వైద్యాధికారిగా అవార్డు

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** ప్రజారోగ్య రంగంలో విశిష్ట సేవలు అందించినందుకు గానూ గుడ్లవల్లేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎం.యశస్వినికి జిల్లా స్థాయిలో ఉత్తమ వైద్యాధికారి అవార్డును సోమవారం ప్రదానం చేశారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి చేతుల మీదుగా డాక్టర్ యశస్వినితో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బందికి ఉత్తమ సేవలకుగాను పురస్కారాలు లభించాయి. గుడ్లవల్లేరు పీహెచ్‌సీలో విధులు నిర్వహిస్తున్న స్టాఫ్ నర్స్ జి.గోపి వెంకటేశ్వరికి ఉత్తమ స్టాఫ్‌నర్స్‌గా అవార్డు ఇవ్వడం జరిగింది. ప్రజలకు విశేష వైద్య



సేవలు అందించినందుకు గాను ఈ అవార్డులను మచిలీపట్నంలో ప్రదానం చేశారు. ఆరోగ్య సేవల మెరుగుదలతో పాటు ప్రజల ఆరోగ్య సంక్షేమానికి చేసిన కషిని గుర్తించి అవార్డులను అందజేశారు. గుడ్లవల్లేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ యశస్విని తో పాటు సిబ్బంది అంకితభావం, నిబద్ధత ప్రశంసనీయమని అధికారులు పేర్కొన్నారు. ఇలాంటి గుర్తింపులు ఆరోగ్య కార్యకర్తలకు మరింత ప్రేరణనిస్తాయని తెలిపారు. ఈ పురస్కారాలు గుడ్లవల్లేరు పిహెచ్‌సీకి గర్వకారణంగా నిలిచాయన్నారు. గ్రామ స్థాయిలో ప్రాథమిక ఆరోగ్య సేవల బలోపేతంలో ఈ కేంద్రం కీలక పాత్ర పోషిస్తున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పి.యుగంధర్ పాల్గొన్నారు.

### వాడవాడలా 77వ గణతంత్ర వేడుకలు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన అవనిగడ్డలో వాడవాడలా భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సోమవారం గాంధీ క్షేత్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ గాంధీ విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కళాశాల బాలికల వసతి గృహం విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించారు. గాంధీ క్షేత్రంలోని పలువురు స్వాతంత్ర సమరయోధులకు పూలదండలు వేసి నివాళులర్పించారు. అనంతరం వంతెన సెంటర్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర ఉద్యమ సారధి మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలదండలు వేసి నివాళులర్పించారు. స్వర్గీయ ఎంవీ కృష్ణారావు శతజయంతి సందర్భంగా కృష్ణారావు విగ్రహానికి శతజయంతి కమిటీ సభ్యులతో కలిసి బుద్ధ ప్రసాద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు యాసం. చిట్టిబాబు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు బచ్చు, వెంకట్నాథ్ ప్రసాద్, గాంధీ క్షేత్రం కార్యదర్శి మతి. శ్రీనివాసరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజనాల. వీరబాబు తదితరులు పాల్గొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్యే, ఆ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ సింహాద్రి రమేష్ బాబు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తుంగల. సుమతి దేవి, జడ్పిటిసి చింతలపూడి. లక్ష్మీనారాయణ, పార్టీ జిల్లా పంచాయ తీరాజ్ విభాగం అధ్యక్షులు సింహాద్రి. వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు రేపల్లె. శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష పాల్గొన్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు కార్యాలయం వద్ద విక్కుర్తి రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగులు ఎన్జీవోస్ మాజీ నాయకులు అబ్దుల్ అజీజ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి అధ్యాపకులు భోగాది సుబ్రహ్మణ్యేశ్వర రావు, పులిగడ్డ మాజీ సర్పంచ్ దాసి హాజీ బాబు, విశ్రాంతి వ్యాయామ ఉపాధ్యాయులు కోసూరు. పూర్ణచంద్రరావు, భూపతి భాస్కరరావు, టిడిపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు గోగినేని సోమశేఖర్, మాజీ సర్పంచ్ వేమూరి ప్రభాకర్ రావు, న్యాయవాది విక్కు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల వద్ద నిర్వహించిన గణతంత్ర వేడుకల కార్యక్రమంలో అవనిగడ్డ బార్ కౌన్సిల్ జాయింట్ సెక్రెటరీ రాయపూడి వేణుగోపాల్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నరహరిశెట్టి శ్రీమన్నారాయణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కాగితాల సుదర్శన్ పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.

# వాడవాడలా 77వ గణతంత్ర దినోత్సవం



## ప్రతి ఒక్కరిలో దేశభక్తి ఉప్పొంగాలి

### రిపబ్లిక్ డే సందేశం ఇచ్చిన కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరిలో దేశభక్తి ఉప్పొంగాలని, మన స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మన భుజస్కందాలపై ఉందని, గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ అన్నారు. సోమవారం కానూరు పంచాయతీ సచివాలయంలో, పెద్ద కానూరు ఎలిమెంటరీ స్కూల్,వన్నారు కానూరు ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గోపు సత్యనారాయణ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు విద్యార్థులకు 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సెక్రటరీ శ్రీహరి దివి మహేష్,గోపు వెంకటరమణ, పితా రాము, బొమ్మిడి పెద్ద ఏడుకొండలు, ఎం. కృష్ణమూర్తి, ఈ. సత్యనారాయణ,వన ప్రభాకరరావు, గోపు కనక పెద్ది రాజులు, విజయ్,సచివాలయ సిబ్బంది, స్కూల్ టీచర్స్,అంగన్వాడీ సిబ్బంది, బుక్ కీపర్స్,ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## స్ఫూర్తి ఫౌండేషన్ సేవలకు అవార్డ్



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** సమాజ సేవలో విశేషంగా కృషి చేస్తున్న స్ఫూర్తి ఫౌండేషన్‌కు గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సేవా అవార్డును బహుకరించారు. స్ఫూర్తి ఫౌండేషన్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించిన కలెక్టర్ డి.కె.బాలాజీ చేతుల మీదుగా స్ఫూర్తి ఫౌండేషన్‌కు అవార్డు అందజేశారు. ప్రభుత్వానికి, కలెక్టర్‌కు స్ఫూర్తి ఫౌండేషన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## 45వ డివిజన్లో ...



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఈడేపల్లి శాఖా గ్రంథాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొర్రె పాటి గోపీచంద్ విచ్చేసి జాతీయ పతకావిష్కరణ చేసినారు. 45వ వార్డు సచివాలయం సిబ్బంది హాజరయ్యారు. గొర్రెపాటి గోపీచంద్, పివి ఫణి కుమార్ మాట్లాడుతూ అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గ్రంథాలయ నిర్వాహకురాలు కోన వెంకటేశ్వరమ్మ కార్యక్రమానికి విచ్చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. నూకల సత్యనారాయణ వీరభద్రరావు స్రవంతి, ప్రసూన, లక్ష్మి పాల్గొన్నారు.



## కేడీసీసీ బ్యాంక్ కార్యాలయంలో..

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** దేశవ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఉత్సాహంగా కొనసాగుతున్న నేపథ్యంలో, మచిలీపట్నంలోని కేడీసీసీ బ్యాంక్ ప్రధాన కార్యాలయం ప్రాంగణంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్ హాజరై వేడుకలకు విశిష్టతను చేకూర్చారు. కార్యక్రమ ప్రారంభంలో నెట్టెం రఘురామ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, హాజరైన అధికారులు, సిబ్బంది సమూహంగా జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం గౌరవ వందనం నిర్వహించారు. జాతీయ జెండా రెపరెపలాడుతుండగా ప్రాంగణమంతా దేశభక్తి నినాదాలతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సీఈవో శ్యామ్ మనోహర్ జనరల్ మేనేజర్ చంద్రశేఖర్ అలాగే కేడీసీసీ బ్యాంక్ ఉద్యోగులు కూడా హాజరై కార్యక్రమ విజయవంతానికి తమ వంతు సహకారం అందించారు.

## మచిలీపట్నం జనసేన పార్టీ కార్యాలయంలో...



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జనసేన పార్టీ ఇన్చార్జి డిసిఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పినిశెట్టి ఛాయాదేవి అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ శ్రీవంపు గడవల చౌదరి, జోడుగుళ్ళ దేవస్థాన చైర్మన్ దేవనూరి వీరబాబు కరగ్రహార శివాలయ దేవస్థాన చైర్మన్ తోట భాస్కర్, జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు, యూత్ అధ్యక్షులు కూనపరెడ్డి ప్రసాద్మత్స్యకార విభాగ రాష్ట్ర కార్యదర్శి మోకా రవి డివిజన్ ఇన్చార్జిలు మహమ్మద్ బాషి,పినిశెట్టి వేణు,వాళ్లే రామినాయుడు, కోటి, ఫణి, పెద్ద సింగు చిరం జీవి, గంపలకృష్ణ, ఈవనమణిబాబు, సునీల్, త్రిపురారి తరుణ్, మంత్రిపుద్వి తిరుమలశెట్టిరాజు, నవీన్ పాల్గొన్నారు.

## పామర్రు వైసీపీ కార్యాలయంలో..



**పామర్రు మేజర్ న్యూస్ :** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పామర్రులోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఆ పార్టీ నాయకులు జెండా ఎగరవేసి వేడుకలను నిర్వహించారు. మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ ఆదేశాలు మేరకు ఆ పార్టీ నాయకులు గణతంత్ర దినోత్సవ వేడుకలు చేశారు. ఈ కార్యక్రమంలో పామర్రు మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వరరావు, ఎంపిపి దాసరి అశోక్ కుమార్, జడ్పిటిసి సభ్యురాలు కూనపురెడ్డి స్వరూపరాణి, వైస్ ఎంపిపి లు ఆరుమళ్ళ రమాదేవి, ఆరేపల్లి శ్రీనివాసరావు లతోపాటు పలువురు స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో..

**పామర్రు మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పామర్రులోని మండల పరిషత్ బాలికల, భవిత పాఠశాలలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో జాతీయ పతాకం ఎగురవేసిన అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామ రెవెన్యూ అధికారి నాగిశెట్టి నాగాంజనేయులు ఉత్తమ సేవలందించినందుకు గాను మానవతా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి ప్రతిభా పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మానవతా సేవా సంస్థ అధ్యక్షులు ఎన్. త్రివిక్రమరావు (ఎన్టీఆర్), చైర్మన్ శీతాల ప్రసాద్, ప్రతినిధులు పి.ఎం.ఎస్. ప్రసాద్, వైఎస్ఎన్ ప్రసాద్, సోమవరపు రామారావు, బొమ్మారెడ్డి కోటిరెడ్డి, పి.జగన్మోహనరావు, నీలి సాంబశివరావు, ఎం.ప్రభాకరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎ. హేమలక్ష్మి, ఎం.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## పమిడిముక్కల మండలంలో..



**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పమిడిముక్కలలో తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ కె.నవీన్ కుమార్ జాతీయ జెండాను ఎగురువేయగా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎండిఓ వీర్ల సీతారామరాజు జాతీయ పతాకాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కాసాని వేద సుప్ర, వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్, ఎంఈఓ 2 శ్రీనివాస్, డిప్యూటీ ఎంపీడీవో తవీర్య, ఎపిఎం వెంకటేశ్వర్లు, పరిపాలన అధికారి గోలి రామకృష్ణ, ఎంపిటిసిలు వీర్ల ఆదిశేషు, మేరుగ రాజేశ్వరి, మండల పరిషత్ సిబ్బంది, వెలుగు సిబ్బంది, జీసస్ పబ్లిక్ స్కూల్, మండల పరిషత్, జిల్లా పరిషత్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఆయా కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు. అలాగే మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, బ్యాంకులు, పోలీస్ స్టేషన్ వద్ద సంబంధిత అధికారులు జాతీయ జెండాలను ఎగురవేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో నిర్వహించిన వేడుకలలో పాల్గొన్న వక్తలు గణతంత్ర దినోత్సవ విశిష్టతను వివరించారు.

## తోట్లవల్లూరు మండలంలో ..



**తోట్లవల్లూరు మేజర్ న్యూస్ :** మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, బ్యాంకుల వద్ద జాతీయ జెండాలను ఎగురవేసి వేడుకలు నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద కార్యాలయ పరిపాలన అధికారి టి.ఉదయభాస్కర్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు, ఎపిఒ వినీల, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, మండల విద్యాశాఖ, వెలుగు కార్యాలయాల సిబ్బంది, ఎన్ సిసి విద్యార్థులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



## గుడ్లవల్లేరు పంచాయతీలో "గణతంత్రం"

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి ఎజెఎల్ నరసింహారావు నేతృత్వంలో జరిగిన గణతంత్ర వేడుకలకు అతిథిగా ఎంపిడిఓ, పంచాయతీ ప్రత్యేక అధికారి ఎండి ఇమ్రాన్ జెండా వందనం జరుపగా భారత దేశ గణతంత్రకు కారణమైన డాక్టర్ అంబేద్కర్ తదితర మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, వారి సేవలను కొనియాడారు. వేడుకలను అత్యంత వైభవంగా పంచాయతీ, సచివాలయాలు, అంగన్వాడీ తదితర ఉద్యోగులందరూ కలసి నిర్వహించి భారత దేశం గణతంత్రకు ప్రతిబింబాలైన సమైక్యత, సమగ్రతలను చాటిచెప్పడమేకాక ప్రతిజ్ఞ చేసారు. కార్యక్రమంలో శానిటేషన్ అధికారి పవన్ కుమార్, పంచాయతీ, సచివాలయం, అంగన్వాడీ ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీసాయి విద్యానికేతన్‌లో...



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గణతంత్రదినోత్సవ వేడుకలు గుడ్లవల్లేరు శ్రీసాయి విద్యానికేతన్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎపి కాపు కార్పొరేషన్ డైరెక్టర్, జడ్పీ మాజీ ఉపాధ్యక్షురాలు శాయన పుష్పవతి జెండావందనం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి శాయన పుష్పావతి, శాయన సూరప్రసాద్ (నీటిసంగం డైరెక్టర్)లను ఘనంగా సన్మానించారు. టిడిపి ప్రముఖులు పెన్నేరు రమేష్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థినీ, విద్యార్థుల దేశభక్తి గీతాలు, నృత్యాలు గణతంత్ర సందేశతను చాటిచెప్పే విధంగా పలువురిని అలరించడం విశేషం.

## పని పట్ల అంకితభావానికి గౌరవం

### ఉత్తమ అవార్డు అందుకున్న పని రాక్షసుడు తహసీల్దార్ వెంకటేశ్వరరావు



**వత్సవాయి జనవరి 26 మేజర్ న్యూస్ :** వత్సవాయి మండలంలో బాధ్యతలు నిర్వర్తిస్తూ అత్యుత్తమ సేవలు అందిస్తున్న తహసీల్దార్ వెంకటేశ్వరరావు (రాహుల్) కు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మి షా చేతుల మీదుగా ఉత్తమ తహసీల్దార్ అవార్డు అందుకున్నారు. నందిగామ డివిజన్ రెవిన్యూ అధికారులు ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసారు. ఉద్యోగుల్లో నిజంగా అత్యుత్తమ సేవలు కనబరిచే వ్యక్తి పని పట్ల అంకితభావంతో, బాధ్యతతో ముందుకు సాగే ఆయనను చూస్తే "పని రాక్షసుడు" అనే మాటకు అర్థం తెలుస్తుందని, రెవిన్యూ సమస్యలతో పాటు రైతుల అవసరాలు ఏ సమయంలో వచ్చినా వెనుకాడకుండా రాత్రి సమయం అయినా ఫీల్డ్‌కు వెళ్లి పరిస్థితిని పరిశీలించి, రైతుల సమస్యలు, పేదవారి, సమస్యలు, తెలుసుకొని, సమస్య పరిష్కారానికి కృషి చేసే గొప్ప మనసున్న సేవాభిలాషీ అని కొనియాడారు.

# చింతలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు






చందర్లపాడు, మేజర్ న్యూస్ : 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా వివిధ స్వతంత్ర పోరాట నాయకులు వేశాధారణతో విద్యార్థులు సందడి చేసారు. చందర్లపాడు మండలం చింతలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పలు దేశభక్తి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సాంబశివరావు మాట్లాడుతూ దేశ అభి వృద్ధి లో రాజ్యాంగం ఎంతో కీలకం అని పలు నాయకులు కృషిని తెలిపారు. ఇందులో భాగంగా ఆటల పోటీలు నిర్వహించారు. వీటిలో గెలుపొందిన వారికీ, గ్రామ పెద్దలు సూర్యదేవరా మోహన్ బాబు తమ సొంతం డబ్బులు పది వేల రూపాయలుతో బహుమతులు అందజేశారు. వారికి ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది ఘనంగా శాలువాతో సత్కరించారు. అలాగే మరొక ప్రత్యేక అంశం గ్రామానికి చెందిన బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ కి చెందిన జవాను పూర్వ విద్యార్థి ఆవుల పుల్లారావ్ విచ్చేసి తమ అమూల్యమైన సందేశం ఇచ్చారు. వారిని కూడ దుస్సాలువాతో సత్కరించారు. ఇందులో గ్రామ పెద్దలు విద్యా కమిటీ ఎస్ఎంసి చైర్మన్ రాజారావు, గ్రామసర్పంచ్ ఖాసీం, ప్రాథమిక వ్యవసాయ చైర్మన్ లింగయ్య, ముక్కపాటి నరసింహారావ్, చనుమోలు వెంకటేశ్వర్లు, బ్రహ్మయ్య, జానీ తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు వెంకట్, సుధారాణి, సురేష్, కిరణ్, రాజేశ్వరి, జానీ మియా, రహినా, ప్రవీణ్, వాణి, సత్య నారాయణ, హేమ, నాగేశ్వరావు, నూకరాజు పాల్గొన్నారు.



# శ్రీ కోదండ రామస్వామి దేవస్థానానికి రైతుల ధాన్య సమర్పణ




**హనుమాన్ జంక్షన్, మేజర్ న్యూస్ :** బాపులపాడు మండలం రంగయ్య అప్పారావుపేట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కోదండ రామస్వామి దేవస్థానానికి ఆ గ్రామానికి చెందిన రైతులు భక్తిశ్రద్ధలతో ధాన్యాన్ని సమర్పించారు. పంటలు సమృద్ధిగా పండినందుకు స్వామివారికి కృతజ్ఞతగా ఈ ధాన్యాన్ని ఆలయానికి అందజేశామని రైతులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్వామివారి నిత్య నైవేద్యం, పూజా కార్యక్రమాలు, అన్నప్రసాద వితరణ నిరాటంకంగా కొనసాగాలనే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం సంప్రదాయంగా ధాన్యం సమర్పిస్తున్నామని పేర్కొన్నారు. అలయ అభివృద్ధి కమిటీ కోశాధికారి పరుచూరి సుకన్య మాట్లాడుతూ, గ్రామ రైతుల సహకారంతో దేవాలయంలో నిత్య పూజలు, మహానైవేద్యం, అన్నప్రసాద కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించగలుగుతున్నామని తెలిపారు. వక్కలగడ్డ చంద్రశేఖర రావు, పరుచూరి ప్రసాద్, నల్లిబోయిన రాఘవులు, నల్లిబోయిన వెంకట సాంబశివరావు, నల్లిబోయిన శ్రీనివాసరావు, నల్లిబోయిన లక్ష్మణ స్వామి, కాట్రగడ్డ లక్ష్మీనారాయణ, నగుళ్ల వీరబాబు, కొల్లి శంకర్రావు, మామిడాల సుబ్బారావు తదితరులు ఈ కార్యక్రమంలో ధాన్యాన్ని సమర్పించినట్లు ఆమె వివరించారు. గ్రామ రైతుల భక్తి భావనతో అందించిన ఈ ధాన్యాన్ని స్వామివారి నిత్య నైవేద్యం, పూజా కార్యక్రమాలు, అన్నప్రసాద వితరణకు వినియోగిస్తామని ఆలయ అభివృద్ధి కమిటీ తెలిపింది.

# కలెక్టరేట్‌లో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను పొందుతూ మన బాధ్యతలను విస్మరించకుండా దేశాభివృద్ధికి తోడ్పడాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం నగరంలోని కలెక్టరేట్‌లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తొలుత జిల్లా కలెక్టర్ మహా త్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతం ఆలాపన, గౌరవ వందనం చేశారు. తదుపరి జిల్లా కలెక్టర్ చిన్నారులను ఆప్యాయంగా పలకరిస్తూ చాక్లెట్లు, కలములు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మన భారతదేశానికి 1947 లో స్వాతంత్రం వచ్చిందని, భవిష్యత్తులో దేశంలో ఎలా పాలన ఉండాలి ఎలాంటి అంశాలు పొందుపరిస్తే దేశం సజావుగా ముందుకు నడు స్తుందో దేశ సార్వభౌమత్వానికి సమగ్రతకు పటిష్టంగా ఉంటుందో దేశ భవిష్యత్తుకు అనుకూలించే అంశాలను అన్నింటిని దృష్టిలో ఉంచుకొని రాజ్యాం గ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో రాజ్యాంగం రూపొందించబడిందన్నారు. మన రాజ్యాంగం 1950 సంవత్సరం జన వరి 26న అమలులోకి వచ్చిందన్నారు. మన రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగం అన్నారు. గర్వంగా భావించాలన్నారు. అధికారం అంతా ఒక్క చోటనే కేంద్రీకృతం కాకుండా రాజ్యాంగంలో కొన్ని పటిష్టమైన వ్యవస్థలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాజ్యాంగం ప్రతి ఒక్కరికి ప్రాథమిక హక్కులు కల్పించిందని అంతేకాకుండా బాధ్యతలను కూడా మనం విస్మరిం చకుండా గుర్తు చేసుకుంటూ దేశాభివృద్ధికి తోడ్పడాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్‌లోని తెలుగు తల్లి విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో సహాయక ఫర్హీన్ జాహిద్, డిఆర్ఓ చంద్రశేఖర రావు, కెఆర్ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి, డిప్యూటీ కలెక్టర్ నారాయణ, కలెక్టరేట్ ఏవో రాధిక, కలెక్టర్ కార్యాలయ ప్రాంగణం లోని అధికారులు, సిబ్బంది, పోలీస్ బ్యాండ్ మేళం, ఎన్సిసి క్యాడేట్లు పాల్గొన్నారు.




## జనసేన పార్టీ కార్యాలయం వద్ద గణతంత్ర వేడుకలు

**పామర్రు మేజర్ న్యూస్ :** నియోజవర్గ కేంద్రమైన పామర్రులోని జనసేన పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ తాడిశెట్టి నరేష్ ఆధ్వర్యంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా పార్టీ నాయకులతో కలిసి నరేష్ జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పామర్రు మండల అధ్యక్షులు గుంప గంగాధరరావు, రాపర్ల ఎంపిటిసి సభ్యులు కూనపరెడ్డి సుబ్బారావు, మండల కమిటీ సభ్యులు ఎర్రంశెట్టి వీరాస్వామి, సింహాద్రి క్రాంతి కుమార్, కాకర్ల జగన్మోహన్, శెట్టి పవన్, పెద్దమద్దాలి జనసేన నాయకులు ఇషు నవాబ్ తదితరులతోపాటు పలువురు జనసైనికులు పాల్గొన్నారు.



## నైతిక విలువలతో కూడిన విద్యను అభ్యసించాలి

**చల్లపల్లి మేజర్ న్యూస్ :** విద్యార్థులు నైతిక విలువలతో కూడిన విద్యను అభ్యశించాలని స్థానిక శాసన సభ్యులు మండలి బుద్ద ప్రసాద్ ఆకాంక్షించారు. విజయ క్రాంతి జూనియర్ కాలేజీ లో ఫేర్వెల్ పార్టీ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మండలి బుద్ద ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు ఎంచుకున్న రంగంలో ప్రావీణ్యత సాధించి ప్రధమ స్తానంలో నిలవాలని సూచించారు. దివిసీమ ప్రాంతం లో క్రాంతి విద్య సంస్థలు విద్యార్థులకు విద్యతో పాటు నైపుణ్యాలను, నైతిక విలువలను నేర్పిస్తూ సామజిక అభివృద్ధికి కృషి చేస్తున్నాయని వారి సేవలను అభినందించారు. 2024 -25 వ సంవత్సరం పరీక్షా ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను వారి తల్లి తండ్రులను ఘనంగా సన్మానించి నగదు బహుమతిని అందించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చల్లపల్లి ఎస్ ఐ డి. దుర్గాంజనేయులు, ఏ ఎంసి చైర్మన్ తోట కనక దుర్గ, ఎంపీపీ కోట విజయ రాధిక, జడ్పీటీసీ రాజులపాటి కళ్యాణి, సర్పంచ్ పైడిపాముల కృష్ణ కుమారి, ప్రముఖులు పరుచూరి దుర్గ ప్రసాద్, అడపా రాంబాబు, దుట్టా వీర రాఘవయ్య, తోట చిన్నబ్బాయి, క్రాంతి కళాశాలల కరస్పాండెంట్ దుట్టా ఉమా మహేశ్వరావు, కళాశాల ప్రిన్సిపాల్ దుట్టా శివ రామ ప్రసాద్‌లతో పాటు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## జె.ఎ.ఓ విజయ కుమారికి ఉత్తమ సేవా ప్రశంసా పత్రం



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** చల్లపల్లి ఏపీ సిపిడిఎల్ అసిస్టెంట్ ఎకౌంట్స్ ఆఫీ సర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ కాకుమాను విజయ కుమారికు కృష్ణాజిల్లా కలెక్టర్ డీ.కె. బాలాజీ చేతుల మీదుగా ఉత్తమ సేవ ప్రశంసా పత్రం, అవార్డు అందుకున్నారు. సోమవారం జిల్లా కేంద్రం మచిలీపట్నంలో, 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జె.ఏ.ఓ విజయ్ కుమారికు జిల్లా కలెక్టర్ బాలాజీ ప్రశంస పత్రం అందజేశారు. శాఖపరమైన ఆర్థిక కార్యకలాపాల పర్యవేక్ష ణలో, ఆదాయ సేకరణలో మెరుగుదల, అకౌంట్స్ వ్యవస్థ యొక్క అభి వృద్ధి, మండల స్థాయిలో ఈ–ఆఫీస్ ఉపయోగాన్ని మొత్తం పరివేక్షణ మె రుగుప రిచినందుకుగాను ఈ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఎస్.ఎ. వో వేణుగోపాల రావు, ఏ.ఏ.ఓ ఉదయ్ కుమారి కార్యాలయ సిబ్బంది ఆమెను అభినందించారు. ఈ సందర్భంగా విజయ కుమారి మాట్లాడు తూ తన సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్పూర్తితో పని చేస్తూ ప్రజలకు ఉత్తమ సేవలందిస్తానని తెలిపారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఉద్వేగభరితంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు







**కృష్ణలంక మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ చైతన్య కృష్ణలంక శాఖలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించి, అమర వీరుల త్యాగాన్ని, వారి జీవిత విశేషాలను, ఔన్నత్యాన్ని విద్యార్థులకు తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.మహాలక్ష్మి మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర్య సమర యోధులు, అమరవీరుల త్యాగఫలాలను, ఆశయసాధనకు ఫలితమే భారతీయుల స్వేచ్ఛ, స్వాతంత్ర్యం. భారతదేశం.. 1950లో రాజ్యాంగాన్ని ఆమోదించి, సార్వభౌమ, ప్రజాస్వామ్య, సామ్యవాద, లౌకిక, గణతంత్ర రాజ్యంగా మారిన చారిత్ర ఘట్టాన్ని గుర్తు చేస్తుంది. డా.బి.ఆర్ అంబేద్కర్ నేతృత్వంలో రూపొందిన రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు, ప్రతిపౌరుడి స్వేచ్ఛ, సమానత్వం, న్యాయానికి చిహ్నంగా నిలుస్తుందన్నారు. సొంత రాజ్యాంగంతో రిపబ్లిక్గా మారిన జనవరి 26, దేశ సార్వభౌమాధికారానికి ప్రతీక అన్నారు. ఎందరో వీరుల త్యాగధనం, పోరాటాల మధురవనం, కీరిరాళ్లకు కిరీటం, ఎన్నో కలలకు సాక్ష్యం.. మన మన గణతంత్ర దినోత్సవం, ప్రతి పౌరుడ మనస్సులోని నిష్కల్మషంగా, స్వచ్ఛతతో గుండెల్లో ధైర్యం, భారతీయులమనే గర్వం, ముందుకు సాగాలని, ప్రభుత్వం పలురంగాలలో విశేష కృషి చేసిన వారికి పద్మశ్రీతో, పద్మభూషణ్, పద్మ విభూషన్, త్రేవరి అవార్డులు ఇచ్చి గౌరవించారు. శాంతియుత దేశం, భారతీయతను ప్రపంచ దేశాలకు చాటిచెప్పాలని 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులు వారిలోని దేశభక్తిని తెలియజేస్తూ నృత్య ప్రదర్శనలు, పిరమిడ్స్‌తో ఆకర్షణీయంగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఈ.జి.యం. యం.మురళి కృష్ణ, ఆర్.బి. జె.రాజేష్‌బాబు, ఇన్‌చార్జులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉత్తమ సేవకు ప్రతిభ పురస్కారం

## ప్రశంసా పత్రం అందుకున్న డీఐపీఆర్వో కార్యాలయం అధికారులు, సిబ్బంది





**విజయవాడ, జనవరి 26, మేజర్ న్యూస్ :** ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలిచే సమాచార పౌర సంబంధాల శాఖలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది అందించిన ఉత్తమ సేవలకుగాను జిల్లా కలెక్టర్ నుండి ప్రశంసా పత్రాలు అందుకున్నారు. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి గణతంత్ర దినోత్సవ వేడుకలలో సమాచార పౌర సంబంధాధికారి కేవీ. రమణారావు, అదనపు పీఆర్వో కె.రవి, ఏవీ సూపర్వైజర్ వివి. ప్రసాద్, అసిస్టెంట్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ ధనుంజయరాజు, టైపిస్ట్ కె.గంగా భవాని లు జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు, జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ నుండి ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఉత్తమ సేవ పురస్కారాలందుకున్న వారికి సమాచార శాఖ అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.









## ఉత్తమ ఎస్ఐగా పెనుగంచిప్రోలు సబ్ ఇన్‌స్పెక్టర్ అర్జున్

### ఆనందంలో పెనుగంచిప్రోలు పోలీస్ సిబ్బంది

**పెనుగంచిప్రోలు, మేజర్ న్యూస్ :** గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ ఎస్ఐలకు అవార్డులు ప్రకటించారు. ఎన్టీఆర్ జిల్లాలోని పెనుగంచిప్రోలు మండలంలో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌గా పని చేస్తున్న అర్జున్ కు ఉత్తమ ఎస్సైగా ఎన్నిక అయ్యారు. పలు దొంగతనాల కేసుల్లో ఆస్తుల సంరక్షణలో వందకు వందశాతం ఎస్సై అర్జున్ ప్రతిభ కనబరచారాని సి పి రాజశేఖర్ బాబు కొనియాడారు. ఈరోజు జరిగిన వేడుకల్లో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ శా, విజయవాడ కమిషనర్ ఆఫ్ పోలీస్ రాజశేఖర్ బాబు చేతుల మీదగా ఈ అవార్డును తీసుకున్నారు. ఈ సందర్భంగా పెనుగంచిప్రో లు గ్రామంలోని ప్రముఖులు విద్యావంతులు పలు సంఘాల నేతలు ఎస్సై అర్జున్ అభినందిస్తున్నారు. అవార్డు రావడం కోసం ఎంతో కృషి చేశారు అంటూ కొనియాడుతున్నారు.

## ప్రతిభా పురస్కారాలు అందుకున్న పామర్రు సిఐ, ఎస్ఐ







**పామర్రు మేజర్ న్యూస్ :** పామర్రు సర్కిల్ పరిధిలో ఉత్తమ సేవలందించినందుకు గాను స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ వి.శుభాకర్, పామర్రు ఎస్సై వి.రాజేంద్రప్రసాద్‌లు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ సేవ పురస్కారాలను అందుకున్నారు. మచిలీపట్నంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ, జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు చేతుల మీదగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ప్రజలకు అందిస్తున్న సేవలు, శాంతి భద్రతల పరిరక్షణ తదితర విషయాలను పరిగణనలోకి తీసుకుని వీరిని జిల్లాస్థాయిలో అవార్డులకు ఎంపిక చేశారు. వీరితోపాటు పామర్రు పోలీస్ స్టేషన్ లో కోర్టు కానిస్టేబుల్ గా పనిచేస్తున్న కృష్ణ కూడా ఉత్తమ సేవలకు గాను ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. పామర్రు సర్కిల్ పరిధిలో సిఐ, స్థానిక ఎస్సై లతో పాటు కానిస్టేబుల్ కూడా ప్రతిభా పురస్కారాలను అందుకోవడం పట్ల పలువురు హర్షం చేస్తున్నారు. పోలీస్ స్టేషన్ సిబ్బందితోపాటు పలువురు గ్రామస్తులు ఈ ముగ్గురిని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## గుడ్లవల్లేరు మండలంలో ఘనంగా గణతంత్ర వేడుకలు

### ఉత్తమ సేవలకు పురస్కారాలు



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు మండల పరిషత్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడినాయి. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎంపిపి కొడాలి సురేష్ జెండా వందనం నిర్వహించగా, ఎంపిడిఓ ఎండి ఇమ్రాన్, డిప్యూటీ ఎంపిడిఓ వి.ఎలీషారావులు జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి వారి సేవలను స్మరించారు. అనంతరం గుడ్లవల్లేరు మండలంలో విధినిర్వహణలో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు మెరిటోరియస్ అవార్డులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి మండల పరిషత్ అధ్యక్షులు కొడాలి సురేష్, ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులను ప్రశంసిస్తూ వారి చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారాలు ప్రదానం చేశారు. ఉత్తమ సేవా పురస్కారం పొందిన పంచాయతీ సెక్రటరీలు కె. వెంకటేశ్వరావు, డి. భాగ్యరాజ్, డిజిటల్ అసిస్టెంట్లు అబ్దుల్ హాది, జి. లీలశ్రీ,ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పి. సాయి సర్వణ్య, ఎ. మోహన్ మనోజ్ కుమార్, వెల్ఫేర్ మరియు ఎడ్యుకేషనల్ అసిస్టెంట్లు జి. సతీష్, సిహెచ్. రాము, వై. జ్యోతి జయరామ్, మహిళా పోలీస్ బి. రాజ్యలక్ష్మి, ఏఎన్ఎం టి. ప్రతిమ, విలేజ్ అగ్రికల్చరల్ అసిస్టెంట్ జె. కనక దుర్గ తదితరులను గుడ్లవల్లేరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం.డి. ఇమ్రాన్, ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి. ఎలిషారావు, మండల విద్యాశాఖాధికారి-2 జి. గోపాల రావు, గుడ్లవల్లేరు పంచాయతీ కార్యదర్శి ఎజెఎల్ నరసిహారావు తదితరులు అభినందించారు. అలాగే మండలంలోని వివిధ గ్రామ సచివాలయాల ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ వేడుకలను విజయవంతం చేశారు.

# సుధాకర్స్ మహిత ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





**కృష్ణలంక మేజర్ న్యూస్ :** సుధాకర్స్ మహిత ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు స్కూల్ చైర్మన్ సుధాకర్ రెడ్డితో పాటు, ప్రిన్సిపల్ వరలక్ష్మి, డీన్ సురేష్ కుమార్, ఇన్‌చార్జెస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను, రాజ్యాంగం యొక్క ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. చిన్నారులు నేతాజీ,గాంధీజీ, రాణీలక్ష్మీబాయి మొదలగు స్వాతంత్ర పోరాట యోధుల వేషాలంకరణతో అలరించారు. వివిధ సాంస్కృతిక పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు.

19 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు: ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999